మహా సిటీ

# నమస్తే NRI.నెట్

The Global Digital Telugu News Paper for NRI's

అక్టోబరు, 2023 సంపుటి 13 , సంచిక 5

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc









18వ ఆటా కన్వెన్షన్ ఏర్పాట్లను సమీక్షించిన ఆటా బోర్డ్ 7వ పేజీలో...




నవంబర్ 30న తెలంగాణ ఎన్నికలు 3వ పేజీలో...




మహిళా రిజర్వేషన్ల చట్టంతో మంచి భవిష్యత్తు - ఎమ్మెల్సీ కవిత 8వ పేజీలో...




ఆసియా క్రీడల్లో భారత్ జైత్ర యాత్ర.. 5వ పేజీలో...



మెరిసిపోతున్న ఈషారెబ్బా 13వ పేజీలో...


ASBL
LOFT
THE KEY TO ENVY
LAUNCHING IN
FINANCIAL DISTRICT, HYDERABAD
STARTING AT
₹ 1.57 CR
EXCLUSIVE 3BHKs
1695 SQ.FT. & 1870 SQ.FT.
# Future Ready
Co-working Spaces
080 471 09111
https://asbl.in/loft
TS RERA: P02400006761

# తెలంగాణతోపాటు ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు

# నవంబర్ 30న తెలంగాణ ఎన్నికలు

**తెలంగాణ సహా ఐదు రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. తెలంగాణ, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మిజోరం రాష్ట్రాలకు శాసనసభ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. తెలంగాణలో నవంబర్ 30వతేదిన ఎన్నికల నిర్వహించనున్నారు.. డిసెంబర్ మూడో తేదిన ఓట్ల లెక్కింపు చేపడతారు.. తెలంగాణ లో మొత్తం 119 నియోజకవర్గాలకు ఒకే విడతలో పోలింగ్ జరగనుంది..మొత్తం ఓటర్ల సంఖ్య 3 కోట్ల 17 లక్షలు.. నవంబర్ 3 నుంచి నామినేషన్‌ల ప్రక్రియ ప్రారంభం కానుంది.**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ వెలువడటంతో రాష్ట్రంలో రాజకీయం మరింత వేడెక్కింది. ప్రధాన రాజకీయ పక్షాలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీతోపాటు బీఎస్పీ ఇప్పటికే ఎన్నికల కోసం సిద్ధమవడం మొదలుపెట్టగా.. ఇకపై పూర్తిస్థాయిలో శక్తియుక్తులను కేంద్రీకరించనున్నాయి. అభ్యర్థుల జాబితాలు, మేనిఫెస్టోల ప్రకటన, ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు, స్టార్ క్యాంపెయినర్ల ప్రచారం వంటివి ఊపందుకోనున్నాయి. ఈ ఏడాది మార్చి నుంచే ఆత్మీయ సమ్మేళనాల పేరిట ఎన్నికల సన్నద్ధతను బీఆర్ఎస్ మొదలుపెట్టింది. అధికారిక కార్యక్రమాల పేరిట సీఎం కేసీఆర్, మంత్రులు జిల్లాల్లో విస్తృతంగా పర్యటించారు. అంతేగాకుండా 50రోజుల క్రితమే అంటే ఆగస్టు 21న అసెంబ్లీ అభ్యర్థుల జాబితాను కూడా విడుదల చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలకే పెద్దపీట వేయడంపై తలెత్తిన అసంతృప్తిని వివిధ నామినేటెడ్ పదవులు, ఇతర రూపాల్లో బుజ్జగించారు. పార్టీ టికెట్ దక్కని ఎమ్మెల్యేలు రేఖానాయక్, బాపూరావు రాథోడ్, ఎమ్మెల్సీలు కసిరెడ్డి నారాయణరెడ్డి, తన కుమారుడికి టికెట్ ఇవ్వలేదనే కారణంతో ఎంపీ మైనంపల్లి హన్మంతరావు బీఆర్ఎస్‌ను వీడారు. మరోవైపు గడిచిన పక్షం రోజుల్లోనే మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు సుమారు 70 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనలు చేయడం ఎన్నికల ప్రచార సభలను తలపించింది. ఈనెల 15న పార్టీ మేనిఫెస్టో ప్రకటన, అభ్యర్థులకు బీఫారాల పంపిణీతోపాటు ఎన్నికల ప్రచార సభలకు కేసీఆర్ శ్రీకారం చుడుతున్నారు.

మరోవైపు రైతు, యువత డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీ స్కీమ్‌ల ప్రకటన వంటి అంశాలతో ఓటర్లను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు మొదలుపెట్టింది. జాతీయ పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశాలను హైదరాబాద్‌లో నిర్వహించడం ద్వారా పార్టీ కేడర్‌లో ఉత్సాహం నింపి, ఎన్నికల సన్నాహాలను వేగవంతం చేసింది. తుక్కుగూడ బహిరంగ సభలో పార్టీ అగ్రనేతలతో హామీలు ఇప్పించింది. ప్రస్తుతం అభ్యర్థుల ఎంపిక కసరత్తుపై పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించింది. ఎన్నికల మేనిఫెస్టోకు తుదిరూపునిచ్చి మరో పది రోజుల్లో విడుదల చేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. అయితే పార్టీ అభ్యర్థుల ఖరారుపై ఇటు హైదరాబాద్, అటు ఢిల్లీలో చర్చలు, సంప్రదింపుల ప్రక్రియ కొనసాగుతున్నా.. ఇంకా కొలిక్కి రాలేదు. 2018 ఎన్నికల్లో చివరి నిమిషం దాకా అభ్యర్థుల ప్రకటనలో జాప్యంతో నష్టం జరిగిందని.. ఈసారి వీలైనంత త్వరగా ప్రకటించాలని పార్టీ నేతలు కోరుతున్నారు. త్వరలో టీపీసీసీ నేతలు బస్సుయాత్ర ప్రారంభించనుండటంతో.. టికెట్ రానివారితో ఇబ్బందులు వస్తాయన్న భావన పార్టీలో వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో దసరా పండుగ తర్వాత అభ్యర్థుల జాబితాను విడుదల చేసే యోచనలో కాంగ్రెస్ అధిష్టానం ఉన్నట్టు సమాచారం. బస్సుయాత్ర, ఇతర అంశాలపై త్వరలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలిసింది.

మరోవైపు భారతీయ జనతా పార్టీ కూడ ఈసారి ఎన్నికల్లో ఎలాగైనా అధికారం దక్కించుకోవాలని ప్రయత్నిస్తోంది. అందుకోసం అవసరమైన అన్నీ కసరత్తులను చేస్తోంది. ఈ ఎన్నికల్లో గెలుపుకోసం ప్రచారం కోసం అగ్రనేతలు కూడా రంగంలోకి దిగారు. ఇప్పటికే అమిత్‌షా సహా పలువురు కేంద్ర మంత్రుల పర్యటనలు ఖరారయ్యాయి. ఆదిలాబాద్‌లో బహిరంగ సభతోపాటు హైదరాబాద్‌లో వివిధ రంగాలకు చెందిన వృత్తినిపుణులు, మేధావులతో నిర్వహించే సమావేశంలో అమిత్‌షా పాల్గొంటారు. ఈ నెల 27న కూడా అమిత్‌షా మరోమారు తెలంగాణలో ఎన్నికల ప్రచారానికి రానున్నారు. ఈ నెల 14న హైదరాబాద్ శివార్లలోని శేరిలింగంపల్లితోపాటు మరో నియోజకవర్గం పరిధిలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, 15న ముషీరాబాద్‌తోపాటు మరోచోట కేంద్ర మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి పర్యటిస్తారని బీజేపీ ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి వెల్లడించారు. ఈ నెల 16న హుజూరాబాద్, మహేశ్వరం అసెంబ్లీ స్థానాల్లో



మిజోరంలో నవంబర్ 7న పోలింగ్ జరుగుతుంది. ఇక సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతా కారణాల రీత్యా ఛత్తీస్‌గఢ్‌లో రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. నవంబర్ 7న తొలి విడత పోలింగ్, నవంబర్ 17న రెండో విడత పోలింగ్ జరుగనుంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో కూడా తెలంగాణలో మాదిరిగా ఒకే విడతలో పోలింగ్ నిర్వహించనున్నారు. మధ్యప్రదేశ్‌లో నవంబర్ 17న, రాజస్థాన్‌లో నవంబర్ 23న పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఛత్తీస్‌గఢ్ తొలి దశ, మిజోరం అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 13న గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్‌ల స్వీకరణకు చివరి తేది అక్టోబర్ 20, నామినేషన్‌ల ఉపసంహరణకు చివరి తేదీ అక్టోబర్ 23. అక్టోబర్ 21 నామినేషన్‌ల స్క్రూటినీ జరుగుతుంది. నవంబర్ 7న పోలింగ్ నిర్వహిస్తారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు, ఛత్తీస్‌గఢ్ రెండో దశ ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 21న గెజిట్ నోటిఫికేషన్ రానుంది. అక్టోబర్ 21 నుంచి నవంబర్ 2 వరకు నామినేషన్‌ల ప్రక్రియ కొనసాగుతుంది. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 30న గెజిట్ నోటిఫికేషన్ వస్తుంది. అదే రోజు నుంచి నవంబర్ 9 వరకు నామినేషన్‌ల ప్రక్రియ జరుగుతుంది. నవంబర్ 17న పోలింగ్ నిర్వహిస్తారు. ఐదు రాష్ట్రాల్లో పోలింగ్ పూర్తయిన తర్వాత డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పర్యటిస్తారని.. 19న మధిరలో కేంద్ర మంత్రి నారాయణస్వామి పర్యటిస్తారని తెలిపారు. మరోవైపు ఈ నెలాఖరులోగా ప్రధాని మోదీ, జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సభలు నిర్వహించేందుకు బీజేపీ సిద్ధమవుతోంది. ఎన్నికల మేనిఫెస్టోకు ముఖ్య నేతలు తుదిమెరుగులు దిద్దుతున్నారు. ఈ నెల 15 లేదా 16 తేదీల్లో 38 మంది అభ్యర్థులతో తొలి జాబితా విడుదల చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.

ఈఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీలు సీపీఐ, సీపీఎం ఇటీవల కాంగ్రెస్‌తో ఎన్నికల పొత్తుకు సిద్ధమయ్యాయి. కానీ చర్చలు కొలిక్కి రాలేదు. సీపీఐ, సీపీఎం పార్టీలకు చెరో రెండు స్థానాలు ఇచ్చేందుకు జాతీయ స్థాయిలో ఒప్పందం కుదిరినట్టు ప్రచారం జరుగుతోంది. కొత్తగూడెం, మునుగోడులో సీపీఐ.. భద్రాచలం, కొత్తగూడెంలో సీపీఐకి కాంగ్రెస్ సీట్లు ఇస్తుందని అంటున్నారు. కానీ అధికారికంగా ఏదీ తేలలేదు. మరోవైపు ప్రొఫెసర్ కోదండరామ్ నేతృత్వంలోని తెలంగాణ జనసమితి కూడా కాంగ్రెస్‌తో కలిసి పోటీచేయాలని భావిస్తున్నా.. ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. కాంగ్రెస్‌లో వైఎస్ షర్మిల నేతృత్వంలోని వైఎస్సార్ తెలంగాణ పార్టీ విలీనం అంశం కూడా మరుగున పడింది. మరోవైపు బహుజన సమాజ్ పార్టీ తొలి విడత జాబితాను ప్రకటించింది. జనసేన, టీటీడీపీ వంటి పార్టీలు కూడా తమ అభ్యర్థులను బరిలోకి దింపేందుకు సన్నాహాలు చేస్తున్నాయి.

# బిజెపికి ఊపునిచ్చిన మోదీ తెలంగాణ పర్యటన





ప్రధాని నరేంద్ర మోది తొలుత పాలమూరు సభలో మాట్లాడి పార్టీలో జోష్ నింపే ప్రయత్నం చేశారు. అలాగే నిజామాబాద్ లోనూ పర్యటించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు .8021 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ వర్చువల్‌గా శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. రామగుండంలో ఎన్టిపిసి నిర్మించిన అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ ప్లాంట్ లో 800 మెగావాట్ల తొలి యూనిట్ ను జాతికి అంకితం చేశారు. ఆయుష్మాన్ భారత్, హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కింద తెలంగాణలోని 20 జిల్లా కేంద్ర ఆస్పత్రులలో నిర్మించనున్న 50 పడకల క్రిటికల్ కేర్ విభాగాలకు శంకుస్థాపన చేశారు. 1200 కోట్లతో నిర్మించిన సిద్దిపేట మనోహరాబాద్ రైల్వే లైన్ ను సిద్దిపేట సికింద్రాబాద్ తొలి రైల్వే సర్వీస్ ను ప్రారంభించారు. అంతకుముందు పాలమూరు సభలో సమ్మక్క సారక్క గిరిజన యూనివర్సిటీ, నిజామాబాద్ లో పసుపు బోర్డు ను ప్రకటించారు .ఈ విధంగా తెలంగాణ బిజెపిలో జోష్ నింపారు. ఓవైపు తెలంగాణపై వరాల జల్లు కురిపించిన ప్రధాని మోదీ.. తర్వాత జరిగిన పబ్లిక్ మీటింగ్‌లో రాష్ట్ర సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. మోదీ ప్రసంగం సభ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. అభివృద్ధి కార్యక్రమంలో ఎలాంటి వరాలు కురిపించారో.. దానికి తగ్గట్టుగా తనదైన స్టైల్‌లో విమర్శనాస్త్రాలు కురిపించారు ప్రధానమంత్రి మోదీ.

స్వచ్ఛ భారత్ అవశ్యకతను తెలియజేస్తూ మహబూబ్ నగర్ బహిరంగ సభలో తన ప్రసంగాన్ని ప్రారంభించిన మోదీ.. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలకు శంకుస్థాపన చేశామన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో పాలు పంచుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలను పదే పదే 'నా కుటుంబ సభ్యులారా' అని సంబోధించిన మోదీ సభలో జోష్ నింపారు. చెప్పింది చేసే ప్రభుత్వం రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని.. ఈ ఎన్నికల తర్వాత ఆ ప్రభుత్వం ఏర్పడుతుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్‌లో తొలుత అధికారిక కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. జాతీయ రహదారులు, రైల్వే తదితర అభివృద్ధి పనులకు వర్చువల్ పద్ధతిలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఓపెన్‌టాప్ జీపులో ప్రజలకు అభివాదం చేస్తూ రెండో వేదికైన 'పాలమూరు ప్రజాగర్జన' బహిరంగ సభ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానికి మహిళలు నృత్యాలు చేస్తూ ఘన స్వాగతం పలికారు.పాలమూరు ప్రజలకు నమస్కారాలు అంటూ ప్రధాని ప్రసంగించారు. వచ్చే ఎన్నికల తర్వాత తెలంగాణ ప్రజలు కోరుకుంటున్న ప్రభుత్వం ఏర్పడుతుందని భాజపా శ్రేణులకు భరోసా కల్పించారు. "తెలంగాణ ప్రజలకు ఇవాళ శుభదినం. రాష్ట్రంలో రూ.13,500 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించాం. కేంద్రం చేపట్టే ప్రాజెక్టులతో ప్రజలకు భారీగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. తెలంగాణ ప్రజలు ఎప్పుడూ భాజపాకు అండగా నిలుస్తున్నారు. లోక్‌సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపాను బలపర్చారు. ప్రజల్లో కనిపిస్తున్న ఉత్సాహం చూస్తుంటే.. తెలంగాణ సమాజం మార్పు కోరుకుంటున్నదని స్పష్టంగా అర్థమవుతోంది. తెలంగాణ ప్రజలు అవినీతి రహిత ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు. ఈ ఎన్నికల తర్వాత తెలంగాణ ప్రజలు కోరుకుంటున్న ప్రభుత్వం ఏర్పడుతుంది" అని మోదీ అన్నారు.భారాస సర్కారు మజ్లిస్ చేతిలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. ప్రభుత్వాన్ని నడిపే కారు స్టీరింగ్ ఎవరిచేతుల్లో ఉందో ప్రజలకు తెలుసన్నారు. అవినీతి, కమీషన్లకు పేరుగాంచిన ఆ రెండు కుటుంబాలు రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడుపుతున్నాయని విమర్శించారు. సామాన్య ప్రజల గురించి ఆ కుటుంబాలకు ఎలాంటి ఆలోచన లేదన్నారు. ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలు మాదిరిగా ప్రభుత్వాన్ని నడుపుతున్నాయని విమర్శించారు. ఆ కంపెనీలో డైరెక్టర్, మేనేజర్, సెక్రటరీ అన్ని పదవులు ఆ కుటుంబ సభ్యులవేనని ఎద్దేవా చేశారు. కొన్ని అవసరాల కోసం కొందరిని సహాయకులుగా నియమించుకున్నారని విమర్శించారు. భాజపాపై ప్రజల



ప్రేమ చూసి కాంగ్రెస్, భారాసకు నిద్రపట్టదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో కూడా అలాంటి మార్పు మళ్ళీ జరుగుతుందని భావిస్తున్నానన్నారు. తెలంగాణ మార్పు కోరుకుంటోందని, అది బీజేపీతోనే సాధ్యమని ప్రజలు భావిస్తున్నారని మోదీ అన్నారు. రాష్ట్రంలో అవినీతి, అబద్ధ వాగ్దానల ప్రభుత్వం వద్దని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని, దానికి బీజేపీ సిద్ధమన్నారు. 'రాణి రుద్రమ్మ వంటి గొప్పవారు పుట్టిన తెలంగాణ ఇది.. మహిళలకు పెద్ద పీట వేసిన ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం. చట్ట సభల్లో మహిళల ప్రాధాన్యత పెంచిన ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం' అని ప్రధాని మోదీ అన్నారు. ఇలా మహిళలకు, పేదలకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు మోదీ. తెలంగాణ అభివృద్ధికి కూడా బీజేపీ కట్టుబడి ఉందన్నారు. దేశంలో గత పాలక ప్రభుత్వాలు చేసిన అభివృద్ధిని ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు ఒక్కసారి పోల్చి చూసుకోవాలని కోరారు. తెలంగాణలో సాగు నీటి ప్రాజెక్టుల పేరు మీద ఎంత దోపిడీ జరుగుతుందో గమనించాలన్నారు. రైతుల పట్ల ఈ ప్రభుత్వ వైఖరి తెలియజేసేందుకు ఇదో చక్కని ఉదాహరణగా మోదీ పేర్కొన్నారు.

నిజామాబాద్ జిల్లా ఇందూరులో ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభలో మాట్లాడుతూ, పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రిగా కేటీఆర్ ను ఆశీర్వదించాలని కేసీఆర్ తనను కోరారని.. అందుకు తాను ఒప్పుకోలేదన్న సంచలన విషయాన్ని వెల్లడించారు. ఇదేమీ రాజరికం కాదని.. ప్రజాస్వామ్యమని తాను చెప్పినట్లుగా వెల్లడించారు. నాలుగు గోడల మధ్య జరిగిన వివరాల్ని మొదటిసారి ప్రధాని నరేంద్ర మోడీ ఓపెన్ కావటం ఇప్పుడు సంచలనంగా మారింది. యువరాజును ముఖ్యమంత్రి చేయటానికి మీరు మహారాజానా అని ప్రశ్నించానని.. అంతకు ముందు భారీ శాలువాతో వచ్చి తనపై ప్రేమ ఒలకబోశారన్నారు. ఎన్డీయేలో బీఆర్ఎస్ ను భాగస్వామిని చేసుకోవాలని కూడా కోరారని.. అందుకు తాను ఒప్పుకోలేదని మోడీ వెల్లడించారు. ఇంతటి సంచలన విషయాలు మాట్లాడి కేసీఆర్ తీరును ఎండగట్టారు. అలాగే కేసీఆర్ కుటుంబ పాలనను విమర్శిస్తూ ఈసారి బిజెపికి అధికారం ఇవ్వాలని కోరారు. తెలంగాణకు ప్రధాని వరాలు.. పసుపుబోర్డు, గిరిజన వర్సిటీ ఏర్పాటు, మహబూబ్‌నగర్‌లో జరిగిన అధికారిక కార్య క్రమంలో ప్రధాని తెలంగాణకు రెండు ప్రధానమైన హామీలను ఇచ్చారు. ఇందులో నిజామాబాద్ జిల్లాకు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పసుపు బోర్డును ప్రకటించారు మోదీ. ములుగు జిల్లాకు గిరిజన యూనివర్సిటీని ప్రకటించారు. 900 కోట్లతో సమ్మక్క సారలమ్మ గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు.




# ఆసియా క్రీడల్లో భారత్ జైత్ర యాత్ర.. రికార్డు స్థాయిలో 107 పతకాలు

ఆసియా క్రీడల్లో భారత ప్లేయర్స్ దుమ్మురేపుతున్నారు. చైనాలోని హంగ్జూ వేదికగా జరుగుతోన్న ఏషియా క్రీడల్లో భారత ప్లేయర్స్ పతకాల పంటను పండిస్తున్నారు. ఈసారి భారత ప్లేయర్స్ ఏకంగా 107 పతకాలు సాధించి అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు. 28 స్వర్ణాలు, 38 రజతాలు, 41 కాంస్యాలతో పతకాల పట్టికలో టీమ్ఇండియా ప్రస్తుతం నాలుగో స్థానంలో కొనసాగుతున్నది.

మహిళల కబడ్డీ ఫైనల్‌లో భారత్ 26-25తో చైనీస్ తైపీని మట్టికరిపించింది. దీంతో టీమ్ఇండియా స్వర్ణం చేజిక్కించుకుంది. అంతకుముందు ఆర్చరీలో ఇండియాకు నాలుగు పతకాలు లభించాయి. ఆర్చరీ మహిళల కాంపౌండ్ సింగిల్స్‌లో జ్యోతి సురేఖ స్వర్ణం సాధించగా, అదితి గోపీచంద్ కాంస్యం గెలుపొందింది. ఇక ఆర్చరీ పురుషుల కాంపౌండ్ సింగిల్స్‌లో ఓజాస్ ప్రవీణ్ డియోటలేకు స్వర్ణం లభించగా, అభిషేక్ వర్మ సిల్వర్ సొంతం చేసుకున్నాడు. ఆసియా క్రీడల్లో ఓజాస్‌కు ఇది మూడో బంగారు పతకం కావడం విశేషం. భారత ఆటగాళ్లు ఈ అద్భుతాన్ని సాకారం చేసినందుకు గాను ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసల వర్షం కురిపించారు. ఆసియా క్రీడల్లో భారత్ అద్భుత విజయం సాధించిందని తెలిపారు. ఇక అక్టోబర్ 10వ తేదీన ఆసియా క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులను ప్రధాని కలవనున్నారు. దేశ ఖ్యాతిని పెంచిన క్రీడాకారులతో మాట్లాడడానికి తాను ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నానని తెలిపారు

నమస్తే NRI .నెట్
The Global Digital Telugu News Paper for NRI's


# మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:13 October: 2023 Issue: 5



Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna
M Venkat Rao

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44


# విశాఖ అభివృద్ధి మరింత వేగవంతం



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి విశాఖపట్టణంను వేదికగా చేసుకుని పాలన చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు విశాఖ నగరం దేశంలోనే అత్యంత శరవేగంగా వృద్ధి చెందుతున్న నగరాల్లో ఒకటిగా కేంద్రంలోని నీతిఅయోగ్ సంస్థ పేర్కొంటోంది. కొద్దిరోజుల క్రితం దేశవ్యాప్తంగా నీతి ఆయోగ్ ఎంపిక చేసిన గ్రోత్ హబ్‌లో విశాఖ స్థానం దక్కించుకుంది. దేశం మొత్తం మీద నాలుగు నగరాలను నీతి ఆయోగ్ ఎంపిక చేయగా అందులో విశాఖ ఒకటి కావడం విశేషం. అందులోనూ దక్షిణాది రాష్ట్రాల నుంచి ఎంపికైన ఏకైక నగరంగా విశాఖ మరో ప్రత్యేకతను నమోదు చేసింది. విశాఖ కాకుండా ముంబై, సూరత్, వారణాసి కూడా ఎంపికయ్యాయి. ఈ నేపథ్యంలో విశాఖ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. విశాఖ నగరాభివృద్ధికి ఉన్న అవకాశాలపై నీతి ఆయోగ్ ప్రత్యేకంగా అధ్యయనం చేయనుంది. ఈ క్రమంలో ఆయా రంగాల అభివృద్ధికి ప్రత్యేక రాయితీలు ఇచ్చే విధంగా అభివృద్ధి ప్రణాళిక సిద్ధం కానున్నట్టు తెలుస్తోంది. విశాఖ అభివృద్ధికి అవసరమయ్యేలా నౌకాశ్రయం, విమానాశ్రయం, రహదారుల అనుసంధానం వంటివి ఉండటంతో పాటు తూర్పు నావికాదళానికి ప్రధాన కేంద్రంగా ఇప్పటికే నగరం ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. అంతేకాకుండా పలు కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలకు కేంద్రంగా భాసిల్లుతోంది. అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఇక్కడ నివాసం ఉంటున్నారు. అందువల్ల ఈ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్న భావనతోనే నీతి ఆయోగ్ ఈ ప్రాంతాన్ని ఎంపిక చేసినట్లు కనిపిస్తోంది. అందులో భాగంగా ఈ ప్రాంతానికి సంబంధించి వివిధ రంగాల్లో ఉన్న అవకాశాలు, అభివృద్ధికి అవకాశం ఉన్న అంశాలను అధ్యయనం చేయనుందని తెలుస్తోంది. విశాఖ నగరాభివృద్ధిపై ఎస్‌వీవోటీ అనాలసిస్ అంటే... స్ట్రెంత్ (బలం), వీక్‌నెస్ (బలహీనతలు), ఆపర్చునిటీస్ (అవకాశాలు), త్రెట్స్ (ఇబ్బందులు).. ఈ నాలుగు అంశాలపై నీతి ఆయోగ్ బృందం అధ్యయనం చేయనుంది. ఇందుకనుగుణంగా ఆ ర్థిక వృద్ధికి కొన్ని లక్ష్యాలను నిర్దేశించుకుని.. వీటిని సాధించేందుకు ఒక పాలసీని రూపొందించనుందని సమాచారం.

విశాఖ నగరంలో ప్రధానంగా ఎగుమతి ఆధారిత పరిశ్రమలతోపాటు ఫార్మా, ఆటో, పెట్రోకెమికల్స్, టెక్స్‌టైల్ రంగాల్లో అవకాశాలు ఉన్నాయి. ఈ రంగాలతో పాటు ఐటీ, ఐటీ అనుబంధ సంస్థలకు కూడా నగరం మంచి ఎంపిక అవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో నీతి ఆయోగ్ బృందం నిర్ణయాలను అమలు చేసేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసింది. రాష్ట్ర స్థాయి కమిటీలో జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి కమిటీలో జీవీఎంసీ కమిషనర్‌లు కీలకంగా వ్యవహరించనున్నారు. వాస్తవానికి నీతి ఆయోగ్ బృందం ఇప్పటికే తన పనిని ప్రారంభించింది. ఇప్పటికే ఒక దఫా విశాఖలో పర్యటించింది. ప్రధానంగా విశాఖ నగర అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్‌తో పాటు చేపడుతున్న పలు పనులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించినట్టు తెలుస్తోంది. అంతేకాకుండా ఇప్పటికే ఉన్న పలు పరిశ్రమలతో పాటు నగర భౌగోళిక విస్తీర్ణం, అభివృద్ధికి ఉన్న అవకాశాలపై అధ్యయనం చేసినట్టు సమాచారం.







# 18వ ఆటా కన్వెన్షన్ ఏర్పాట్లను సమీక్షించిన ఆటా బోర్డ్




అట్లాంటాలో సెప్టెంబర్ 9 న జరిగిన ఆటా బోర్డు సమావేశంలో వచ్చే సంవత్సరం జరగనున్న 18 వ ఆటా కన్వెన్షన్ మరియు యూత్ కాన్ఫరెన్స్ ఉత్సవాలపై సమీక్షించడంతోపాటు దానికి సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు. అలాగే అమెరికన్ తెలంగాణ సొసైటీ ఆధికారికంగా అమెరికా తెలుగు సంఘంలో విలీనం చేయడానికి అంగీకారం తెలపడంతో అధికారికంగా ఎటిఎస్ ఆటాలో విలీనమైంది.

అమెరికా తెలుగు సంఘం (ఆటా) ద్వైవార్షికంగా నిర్వహించు 18వ మహాసభలను 2024 న జూన్ 7,8 మరియు 9 తేదీ లలో అట్లాంటాలో అత్యంత వైభవోపేతంగా జరుపుటకుగాను 2023 సెప్టెంబరు 8,9,10 తేదీలలో అట్లాంటాలోని మారియట్ హొటల్ లో ఆటా బోర్డు సమావేశం, ఫేస్ ఈవెంట్స్ నందు ఆటా18 వ మహాసభల కిక్ ఆఫ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆటా అధ్యక్షురాలు, ఉపాధ్యక్షులు, పూర్వ అధ్యక్షులు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు,రీజనల్ అడ్వైజర్స్, రీజనల్ కోఆర్డినేటర్స్, వుమెన్ కోఆర్డినేటర్స్, స్టాండింగ్ కమిటీస్, ఆటా అడ్వైజర్స్ పెద్ద సంఖ్యలో ఈ సమావేశానికి హాజరయ్యారు. ఆటా అట్లాంటా సభ్యులు మర్యాదపూర్వక స్వాగత సమారోహంతో ఆహ్వానిస్తూ ఆత్మీయ ఆతిథ్యం మరియు అద్వితీయ విందు వినోదాలతో అలరించింది. సెప్టెంబర్ 9 శనివారం ఉదయం 9 గంటలకు బోర్డు సమావేశం గణనాథుని ప్రార్థనతో ఆరంభమయి, ఆటా అధ్యక్షురాలు శ్రీ మతి మధు బొమ్మినేని సారథ్యంలో, ఉపాధ్యక్షులు జయంత్ చల్లా ,పూర్వ అధ్యక్షులు భువనేష్ బుజాల,హనుమంత్ రెడ్డి,కరుణాకర్ మాధవరం,సుధాకర్ పెరికారి మరియు పరమేష్ భీమ్రెడ్డి, కార్యదర్శి రామకృష్ణ రెడ్డి ఆల, కోశాధికారి సతీష్ రెడ్డి, సంయుక్త కోశాధికారి రవీందర్ గూడూర్, ట్రస్ట్ బోర్డ్ సభ్యుల,రీజనల్ అడ్వైజర్స్, రీజనల్ కోఆర్డినేటర్స్, వుమెన్ కోఆర్డినేటర్స్, స్టాండింగ్ కమిటీస్, ఆటా అడ్వైజర్స్ మరియు అట్లాంటా ఆటా బృందం ఆధ్వర్యంలో నిర్విరామంగా సమావేశాన్ని జరిపారు.

ఆటా సభ్యుల ప్రోత్సాహభరిత సందేశాలు , మౌలిక సదు-పాయాల చర్చ, ఆవశ్యక సేవా కార్యక్రమాలు, భారత దేశంలో డిసెంబర్ నెలలో జరుగు ఆటా వేడుకల చర్చలు, ఆమెరికన్ తెలంగాణ సొసైటీ (ఎటిఎస్) సంస్థ విలీనం, సమావేశ సభ్యుల పరిచయం, మహాసభల తాత్కాలిక అడ్హాక్ బృందం ప్రకటన, ఆర్థిక మరియు సేవా అభివృద్ధి సంబంధిత అజెండా, రానున్న బోర్డు సమావేశపు కీలక నిర్ణయాలు, వంటి పలు కీలక అంశాల అధ్యయనంతో ఈ సమావేశం సాగింది.

ఆటా 18 వ సభల నిర్వహణకోసం నియమితులైన కాన్ఫరెన్స్ కన్వీనర్ కిరణ్ పాశం,కాన్ఫరెన్స్ కోఆర్డినేటర్ శ్రీధర్ తిరుపతి, కాన్ఫరెన్స్ డైరెక్టర్ అనిల్ బోదిరెడ్డి నేషనల్ కోఆర్డినేటర్ సాయి సుదినిలు ప్రసంగిస్తూ అట్లాంటా తరుపున అందరికీ అభినందనలు తెలుపుకుంటూ ఆటా సభలకు గాను అందరి సహాయసహకారాలను సవినయంగా కోరుతూ, సభల అజెండాతోపాటు ఇతర పలు అంశాలపై వివరణ అందించారు. ఆటా మ్యాట్రిమోని కమిటీ కో-చైర్ రమేష్ నల్లవోలు మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అట్లాంటాలో వివాహ పరిచయ వేదిక ఏర్పాటు చేసారు. వధూవరులు, తల్లితండ్రులు, మిత్రులు సుమారు 50 కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు.అనంతరం కమ్మని విందుతో బోర్డు సమావేశం సంపూర్ణం అయింది.

ఆటా అధ్యక్షురాలు మధు బొమ్మినేని మాట్లాడుతూ ఆటాలో ఎటిఎస్ కలయిక ఎన్నో అత్యద్భుత సేవా కార్యక్రమాలకు నాంది అంటూ హర్షం వ్యక్తం చేశారు. అమెరికన్ తెలంగాణ సొసైటీ అధ్యక్షులు నరేందర్ చేమెర్ల మాట్లాడుతూ అమెరికా తెలుగు సంఘం (ఆటా) సంస్థ తో విలీనం "ప్రవాసాంధ్రుల మరియు భావి భారతీయుల పట్ల సేవా సంకల్పానికి అసమాన బలం అని తమ ఆనందోత్సాహాలను వ్యక్తపరిచారు. సెప్టెంబరు 9 సాయంత్రం జరిగిన ఆటా కిక్ ఆఫ్ కార్యక్రమంలో భాగంగా సుమారు 300 మంది స్థానిక తెలుగు సంఘాల నేతలు హాజరవ్వగా ఆటా కన్వెన్షన్ లోగో మరియు కిక్ ఆఫ్ సాంగ్ ఆవిష్కరణ, విరాళాల సేకరణ, అడ్హాక్ టీం ప్రకటన, కన్వెన్షన్ కోర్ కమిటీ సభ్యుల పరిచయం, అధ్యక్షులు శ్రీమతి మధు బొమ్మినేని గారి ప్రోత్సాహభరిత ప్రసంగం వంటి పలు ప్రధాన అంశాలతో ఆటా 2024 కన్వెన్షన్ కై ముమ్మర సన్నాహాలతో అంకురార్పణ చేశారు.

## అతిపెద్ద హిందూ ఆలయం ప్రారంభం.. ఎక్కడుందో తెలుసా..?



అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్రం రాబిన్స్‌విల్లే నగరంలో అతిపెద్ద హిందూ దేవాలయం ప్రారంభమైంది. ఇటలీ, బల్గేరియా నుంచి దిగుమతి చేసుకొన్న నాలుగు విభిన్న రకాల పాలరాయి, సున్నపు రాయితో ఈ మందిరాన్ని నిర్మించారు. 126 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ ఆలయ గోడలపై మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్, అబ్రహాం లింకన్ లాంటి నాయకుల చిత్రాలను తీర్చిదిద్దారు. ఈ అక్షర్‌ధామ్ మహా మందిరంలో ఈ నెల 18 నుంచి భక్తులను దర్శనానికి అనుమతించనున్నారు.




# టిటిఎ మెగా కన్వెన్షన్‌కు భారీ ఏర్పాట్లు...

తెలంగాణా అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టిటిఎ) బోర్డ్ సమావేశం ఇటీవల జరిగింది. పలువురు బోర్డ్ నాయకులు, టిటిఎ ప్రముఖులు, వ్యవస్థాపకులు ఈ సమావేశంలో పాల్గొని టిటిఎ మెగా కన్వెన్షన్ విషయంపై చర్చించారు. టిటిఎ వ్యవస్థాపకులు డాక్టర్ పైళ్ల మల్లా రెడ్డి సీటెల్‌లో 2024 జరగనున్న మెగా కన్వెన్షన్ గురించి ఎసి, ఇసి, బిఓడి సభ్యులకు తన అభిప్రాయాలను తెలియజేసి, ఈ మెగా కన్వెన్షన్ విజయవంతానికి కృషి చేయాలని కోరారు. టిటిఎ ప్రెసిడెంట్ వంశీ రెడ్డి మాట్లాడుతూ, తన సొంత నగరం సీటెల్‌లో జరిగిన బోర్డు మీటింగ్‌కు హాజరైనందుకు బోర్డు సభ్యులకు, ఇతర టిటిఎ టీంకు కృతజ్ఞతలు తెలిపారు టిటిఎ 2024 మెగా కన్వెన్షన్ గురించి ప్రజెంటేషన్ ఇచ్చారు మరియు నిధుల సేకరణ, సాంస్కృతిక కార్యక్రమాలపై తన అభిప్రాయాలను అందరితో పంచుకున్నారు. కన్వెన్షన్‌ను విజయవంతం చేయాలని బోర్డు సభ్యులందరినీ కోరారు. ప్రెసిడెంట్ ఎలెక్ట్ నవీన్ మల్లిపెద్ది మాట్లాడుతూ, ఇసీ సభ్యులు ఇప్పటి నుంచే మెగా కన్వెన్షన్ 2024 విజయవంతం కోసం నిధుల సేకరణ కోసం కృషి చేయాలని, ప్రణాళికలతో పనిచేయాలని కోరారు. తెలుగు రాష్ట్రాల్లో జరిగే టిటిఎ సేవాడేస్ కార్యక్రమాలకు అవసరమైన ప్రణాళిక, రోడ్ మ్యాప్‌ను ఈ సందర్భంగా ప్రదర్శించారు. ఈ సేవాడేస్ కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాలని కోరారు.

# సింగపూరులో ఘనంగా తెలుగుతోరణం వేడుకలు

సింగపూరు తెలుగు టీవీ వారు నిర్వహించిన తెలుగుతోరణం తెలుగు నీతిపద్యాల పోటీ చివరి వృత్తం దాదాపు మూడు వందల ప్రేక్షకుల నడుమ, ప్రత్యక్ష ప్రసారంగా ఘనంగా నిర్వహించబడింది.

సింగపూరు తెలుగు ప్రముఖులు డా. బి. వీ. ఆర్. చౌదరి, రాజ్యలక్ష్మి దంపతులతో పాటుగా సింగపూరు నందు ఉన్న తెలుగు సంస్థలు సింగపూరు తెలుగు సమాజం, తెలంగాణా కల్చరల్ సొసైటీ సింగపూరు, కాకతీయ సాంస్కృతిక పరివారము, శ్రీ సాంస్కృతిక కళా సారధి, పోతన భాగవత ప్రచార సమితి సంస్థల ప్రతినిధులతో పాటుగా తెలుగు సమూహాలు అయిన మనం తెలుగు, అమ్ములు, తెలుగు వనితలు మరియు ప్రాడ్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు హాజరయ్యి ఈ కార్యక్రమం ఆసాంతం వీక్షించి తమ అభినందలను తెలియచేసారు.



20 మంది చిన్నారులతో పది వారాల పాటు జరిగిన ఈ పద్యాల పోటీ సింగపూరులోనే మొట్టమొదటి తెలుగు రియాలిటీ షోగా నిలిచి ఇక్కడ ఉన్న చిన్నారులలోని తెలుగు ప్రతిభా పాటవాలను వెలుగులోకి తీసుకొచ్చింది. ఎన్నెన్నో



పద్యాలు నేర్చుకుని, పద్యం చెప్పడమే కాకుండా దాని భావాన్ని, అర్ధాన్ని ఉదాహరణలతో, చిన్ని చిన్ని నీతి కథలతో సహా వివరించడం ఈ పోటీపై వారికున్న ఇష్టాన్ని, శ్రద్దను తెలియ చేసింది, ప్రేక్షకులను అలరించింది.

ఈ పోటీ లో మొదటి స్థానంలో చి. ఓరుగంటి రాధా శ్రీనిధి, రెండవ స్థానంలో చి. సూదలగుంట ఆరాధ్య మూడవ స్థానంలో చి. సింగిరెడ్డి శ్రీనిత విజేతలుగా ఎన్నికయ్యారు. విజేతలతో పాటుగా కార్యక్రమంలో పాల్గొన్న పోటీదారులందరికీ తెలుగు ప్రముఖులు జ్ఞాపికలు అందించడంతో పాటుగా దాదాపు 3 వేల డాలర్ల వరకూ నగదు బహుమతులు కూడా అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన వారికీ జ్ఞాపికలు ప్రధానం చేయడం జరిగింది. పాల్గొన్న చిన్నారులనూ దీవిస్తూ శ్రీ సాయి కుమార్, శ్రీ తనికెళ్ళ భరణి, శ్రీమతి రాధికా, శ్రీ భువన చంద్ర వంటి సినీ ప్రముఖులు పంపిన వీడియో సందేశాలను కూడా వేదిక మీద ప్రదర్శించడం జరిగింది.

కార్యక్రమ నిర్వాహకులు రాధా కృష్ణ గణేశ్న, కాత్యాయని గణేశ్న మాట్లాడుతూ సింగపూరు నందు ఉన్న అన్ని తెలుగు సంస్థలూ అలాగే అందరు తెలుగు ప్రముఖులూ ఒకే సారి ఈ వేదిక మీదకు వచ్చి తమకు ఆశీర్వాదాలు అందించడం చాలా సంతోషదాయకంగా ఉంది అని,అన్ని తెలుగు సంస్థల ఆశీస్సులతో ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం తమ కల అని అది ఈ రోజు నెరవేరిందని తెలియచేసారు. ఈ నీతి పద్యాల పోటీకి న్యాయ నిర్ణేతలుగా రాంబాబు పాతూరి, అపర్ణ గాడేపల్లి మరియు సౌభాగ్యలక్ష్మి తంగిరాల గార్లు కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా కవిత కుందుర్తి, సుబ్బు పాలకుర్తి వ్యవహరించారు.



# మహిళా రిజర్వేషన్ల చట్టంతో మంచి భవిష్యత్తు - ఎమ్మెల్సీ కవిత



భారత దేశంలో మహిళా రిజర్వేషన్ల చట్టం వచ్చిన నేపథ్యంలో భవిష్యత్తులో మహిళలకు మంచి రోజులు వస్తాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. లండన్‌లోని పబ్లిక్ పాలసీకి సంబంధించిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ బ్రిడ్జ్ ఇండియా మహిళా రిజర్వేషన్లు ప్రజాస్వామ్య ప్రక్రియలో మహిళల భాగస్వామ్యం అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో కవిత కీలకోపన్యాసం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదంలో తెలంగాణ సీఎం కేసీఆర్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే మహిళా బిల్లును పార్లమెంటు ఆమోదించాలని తీర్మానం చేయించి కేంద్రానికి పంపించారని గుర్తు చేశారు. ఆ తర్వాత అనేక సందర్భాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు పార్లమెంట్‌లో ఈ అంశాన్ని లేవనెత్తారని, ప్రధాన మంత్రికి కూడా సీఎం కేసీఆర్ లేఖ రాశారని వివరించారు. అయితే, మహిళా రిజర్వేషన్లో ఓబీసీ మహిళలకు కోటా లేకపోవడం ఆందోళకరమని, ఓబీసీ మహిళలకు న్యాయం చేయడం కోసం తమ పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. చట్టసభల్లోకి మరింత మంది మహిళలు ప్రవేశించడానికి మార్గం చూపే విప్లవాత్మక మహిళా రిజర్వేషన్ బిల్లును భారత్ ఆమోదించిందని తెలిపారు. ప్రస్తుతం భారత పార్లమెంటులో 78 మంది మహిళా ఎంపీలుగా ఉన్నారని, మహిళా రిజర్వేషన్లతో ఆ సంఖ్య 181కు చేరుతుందని చెప్పారు.



# మిస్ టీన్ అమెరికాగా భారత సంతతి బాలిక

భారతీయ సంతతికి చెందిన మెక్సికో పౌరురాలు, హైస్కూలు విద్యార్థిని ఉమాసోఫియా శ్రీవాస్తవ మిస్ టీన్ యుఎస్ఎ 2023 కిరీటాన్నిగెలుచుకుంది. అమెరికాలోకి నెవడా రాష్ట్రంలో జరిగిన అందాల పోటీల్లో ఈ కిరీటం ఉమాసోఫియాకు దక్కింది. అకాడమి ఆఫ్ సెయింట్ ఎలిజబెత్‌లో హైస్కూలు జూనియర్‌కు చెందిన 16 ఏళ్ల ఉమాసోఫియా ఈ ఏడాది మొదట్లో జరిగిన మిస్ న్యూజెర్సీ టీన్ యుఎస్ఎని గెలుచుకున్న మొదటి మెక్సికన్%--% ఇండియన్‌గా నిలిచింది. ఇది కలో నిజమో అర్థంకావడం లేదంటూ ఉమా సోఫియా ఆనందాన్ని వ్యక్తం చేశారు. తన జీవితంలో ఇది గొప్ప అనుభూతిగా ఆమె తెలిపారు. ఇంగ్లీష్, స్పానిష్, హిందీ, ఫ్రెంచ్ మాట్లాడగల ఉమాసోఫియా ఐక్యరాజ్యసమితి రాయబారి కావాలన్నదే తన జీవితాశయంగా చెప్పుకొచ్చింది. భారత్‌లోని మురికివాడల్లోని పిల్లలకు మంచి విద్య, సరైన పౌష్టికాహారం, ఆరోగ్య సంరక్షణ కల్పించడం కోసం కృషి చేస్తున్న లోటస్ పెటల్ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థకోసం ఉమాసోఫియా పనిచేస్తోంది.

# ఎస్‌వీఈఎస్ యూఎస్ఏ అలుమ్ని మీట్ 2023




శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ (ఎస్‌వీఈఎస్) ఆధ్వర్యంలో ఆ సంస్థ అనుబంధ కళాశాలల పూర్వ విద్యార్థుల యూఎస్ఏ అలుమ్ని మీట్ 2023 కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ డాక్టర్ బీ.వీ. రాజును స్మరించుకున్నారు. న్యూజెర్సీ ఫోర్డ్స్‌లోని రాయల్ ఆల్బర్ట్ ప్యాలెస్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల్లో శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ గ్రూప్ కళాశాలల్లో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులంతా పాల్గొని సందడి చేశారు. 26 ఏళ్ల క్రితం ప్రారంభించిన ఎస్‌వీఈఎస్ నర్సాపూర్ చెందిన పూర్వ విద్యార్థులతోనూ పెద్ద అలుమ్ని అసోసియేషన్ అమెరికాలో కొనసాగుతుంది. ఫస్ట్ బ్యాచ్ నుంచి 2021 వరకు పూర్వ విద్యార్థులంతా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ విద్యా సంస్థలత స్థాపన, ఎదుగుదల, ఫిలాసిఫీ గురించి ఎస్‌వీఈఎస్ చైర్మన్ కె.వి.విష్ణు రాజు వివరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా ఆనాటి తమ పాత జ్ఞాపకాలు నెమరువేరుస్తున్నారు. ఒకరికొరు ఆత్మీయంగా పలకరించుకుంటూ సందడిగా గడిపారు. న్యూజెర్సీలో జరిగిన కార్యక్రమంలో శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ శ్రీ కె.వి.విష్ణు రాజు, వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, సెక్రటరీ కె.ఆదిత్య, విస్సం, విష్ణు డెంటల్ కాలేజీ డైరెక్టర్ డాక్టర్ ఎం.ఎ.కే.వీ రాజు పాల్గొన్నారు.




# 553 మంది పేద విద్యార్థులకు తానా బ్యాగుల పంపిణీ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం మాజీ అధ్యక్షుడు డా. నవనీతకృష్ణ గొర్రెపాటి బ్యాక్‌ప్యాక్ పథకంలో భాగంగా తానా డెట్రాయిట్ ఆధ్వర్యంలో గోంపర్స్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 553 బ్యాగులను తానా నాయకులు పంపిణీ జేశారు. తానా నాయకులు సురేష్ పుట్టగుంట, చిలుకూరి రాంప్రసాద్, జంపాల విష్ణులు ఈ కార్యక్రమానికి చేయూతనందించారు. కాంగ్రెస్ సభ్యుడు తానేదార్, తానా అధ్యక్షుడు నిరంజన్ శృంగవరపులు ముఖ్య అతిథిగా హాజరయి బ్యాగులను పంపిణీ చేసి నిర్వాహకులను అభినందించారు.




## ఎపిలో నాట్స్ ఉచిత వైద్య శిబిరం విజయవంతం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ తన సేవా కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా కొవ్వలిలో నాట్స్ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసింది. కొవ్వలి గ్రామంలో ఏలూరు హేలాపురి రూరల్ లయన్స్ క్లబ్, వెంగి జెమ్స్ లయన్స్ క్లబ్, ఏలూరు ఆయుష్ హాస్పిటల్స్ నాట్స్ ఉచిత వైద్య శిబిర నిర్వహణకు సహాయ సహకారాలు అందించాయి. నాట్స్ మార్కెటింగ్ అండ్ ఫైనాన్స్ ఉపాధ్యక్షుడు భాను ప్రకాశ్ ధూళిపాళ్ల చొరవతో ఏర్పాటైన ఈ ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 200 మంది పేదలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు.కొవ్వలి గ్రామంలో పేద రోగులందరికి షుగర్, బీపీ, గుండె, కంటి చూపు పరీక్షలు నిర్వహించారు. భాను ప్రకాశ్ ధూళిపాళ్ల చక్కటి సమన్వయంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నాట్స్ దిగ్విజయంగా నిర్వహించి స్థానికుల ప్రశంసలు పొందింది. పేద రోగులకు నాట్స్ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడాన్ని స్థానికులు అభినందించారు. జన్మభూమి రుణం తీర్చుకునేందుకు నాట్స్ నాయకుడు భాను ధూళిపాళ్ల చేసిన కృషిని నాట్స్ చైర్ విమెన్ అరుణ గంటి ప్రశంసించారు. భాషే రమ్యం సేవే గమ్యం అనే నినాదాన్ని చేతల్లో చూపించిన భాను ప్రకాశ్ ధూళిపాళ్లను నాట్స్ అధ్యక్షుడు బాపయ్య చౌదరి(బాపు)నూతి అభినందించారు.

## సింగపూర్ తెలుగు సమాజం (STS) ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు




సింగపూర్ తెలుగు సమాజం ఆధ్వర్యంలో తెలంగాణ గ్రామీణ సంప్రదాయ పండుగ అయిన బతుకమ్మ పండుగను అక్టోబర్ 21వ తేదీన సాయంత్రం 5 గంటల నుండి స్థానిక టాంపనిస్ సెంట్రల్ పార్క్ నందు జరుపుకోవటానికి ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు. దసరా పండుగ ముందు వచ్చే వారాంతం కనుక కార్యక్రమానికి అందరూ విచ్చేసి జయప్రదం చేయాలని కార్యక్రమ నిర్వాహకులు కురిచేటి స్వాతి కోరారు.

ఈ కార్యక్రమానికి ప్రఖ్యాత గాయని వరమ్ ప్రత్యక్ష గానం ప్రత్యేక ఆకర్షణ అని తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే వారందరికీ పసందైన భోజన ఏర్పాట్లు చేస్తున్నామని అధ్యక్షులు బొమ్మారెడ్డి శ్రీనివాసులురెడ్డి చెప్పారు. అంతేగాక మొదటి 3 ఆకర్షణీయమైన బతుకమ్మలకు ప్రత్యేక బహుమతులు ఇవ్వనున్నారు. ఒక లక్కీ విజేతకు 5 గ్రా|| బంగారం బహుమతిగా ఇస్తున్నామని కార్యదర్శి పోలిశెట్టి అనిల్ కుమార్ తెలిపారు. సింగపూర్‌లోని పలు ప్రాంతాల నుండి ప్రత్యేక రవాణా (బస్) ఏర్పాటు చేస్తూ ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున్న నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలు జయప్రదంగా జరగాలని తెలుగువారందరూ ఆకాంక్షిస్తున్నారు.



## చంద్రబాబుకు మద్దతుగా ఎన్నారైల నిరసన

తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కొలరాడోలోని డెన్వర్ పట్టణంలో ప్రదర్శన చేపట్టారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బాబు కోసం మేము సైతం అంటూ ప్లకార్డులు పట్టుకొని ఎన్నారైలు నినాదాలు చేశారు. డెన్వర్ వీధుల్లో పెద్దలు, పిల్లలు, మహిళలు, యువత చంద్రబాబుకు మద్దతుగా శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డెన్వర్ కొలరాడో టీడీపీ కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

## చంద్రబాబుకు మద్దతుగా వాషింగ్టన్‌లో కాంతితో క్రాంతి



తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు మద్దతుగా అమెరికాలోని వివిధ ప్రాంతాల్లోనూ టీడీపీ శ్రేణులు, అభిమానులు, కాంతితో క్రాంతి కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించారు. వాషింగ్టన్ డీసీలో మెట్రో ప్రాంతంలో విద్యుత్ దీపాలను ఆపేసి, కొవ్వొత్తులు, మొబైల్ టార్చ్‌లు వెలిగించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి భాను మాగులూరి, యాష్ బొద్దులూరి, సుధీర్ కొమ్మి సమన్వయకర్తఉలగా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో ఆంధ్రప్రదేశ్ అంటే అభివృద్ధికి చిరునామాగా నిలిచిందన్నారు.



## డిట్రాయిట్‌లో కాంతితో క్రాంతి...భారీగా తరలివచ్చిన ఎన్నారైలు

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు డిట్రాయిట్‌లో ఉన్న ఎన్నారైలు కాంతితో క్రాంతి కార్యక్రమంలో పాల్గొని చంద్రబాబుకు మద్దతును తెలియజేశారు. చలిని సైతం లెక్కచేయకుండా దాదాపు 150 మందికిపైగా ఎన్నారైలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. ఎన్నారై టీడీపి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ఎన్నారైలు క్యాండిల్ లైట్లతో సెల్‌ఫోన్ లైట్లతో పాల్గొని జగన్ ప్రభుత్వ దుశ్చర్యను తీవ్రంగా ఖండించారు.




# డల్లాస్‌లో నాట్స్ ఆధ్వర్యంలో కాఫీ విత్ కాప్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) భాషే రమ్యం , సేవే గమ్యం, తమ లక్ష్యం అని చాటడమే కాక దాన్ని నిరూపించే దిశగా ప్రవాసంలోని భారతీయుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్న సంగతి తెలిసిందే. ఇదే క్రమంలో, డల్లాస్ లో అసంఖ్యాకంగా పెరుగుతున్న తెలుగు వారి సంరక్షణ నిమిత్తం, ఇటీవల పెరుగుతున్న నేరాలు, దోపిడీలను దృష్టిలో ఉంచుకొని కాఫీ విత్ ఎ కాప్ అనే కార్యక్రమాన్ని నాట్స్ డల్లాస్ చాప్టర్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. స్థానిక ఫ్రిస్కో మోనార్ఛ్ వ్యూ పార్క్, ఫ్రిస్కో, టెక్సాస్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఫ్రిస్కో పోలీస్ శాఖ నుండి విచ్చేసిన ఆఫీసర్ గిబ్సన్ మరియు డిటెక్టివ్ చావెజ్ ముఖ్యంగా ప్రజలు దొంగతనాలు, దోపిడీల బారిన పడకుండా వహించాల్సిన జాగ్రత్తలు , ఇళ్ళ వద్ద ఏర్పాటు చేసుకోవాల్సిన రక్షణ ఏర్పాట్లను వివరించారు. ఇంటి చుట్టూ ఉండే మొక్కలు, చెట్లను క్రమ పద్ధతిలో ఉంచుకోవాల్సిన ఆవశ్యకతను, లైటింగ్ వ్యవస్థ ప్రాముఖ్యాన్ని తెలియచేశారు. పండుగలు, సెలవలు వంటి సందర్భాలలో విలువైన నగలు, ఇతర వస్తువులను భద్రపరచటంలోనూ, వాటిని ధరించి బయటకు వెళ్ళేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. నాట్స్ డల్లాస్ కార్యవర్గ సభ్యులు చాప్టర్ కో అర్డినెటర్స్ రవి తాండ్ర, సత్య శ్రీరామనేని మరియు ఇతర సభ్యులు శ్రీధర్ న్యాలమాడుగుల, రవి తుపురాని, పార్ధ బొత్స, శివ నాగిరెడ్డి, రవీంద్ర చుండూరు, గౌతమ్ కాసిరెడ్డి లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాట్స్ అధ్యక్షులు బాపు నూతి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ రాజేంద్ర మాదాల ఈ కార్యక్రమంలో పాల్గొని, మన కమ్యూనిటీకి ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలతో పాటు అనేక విజయవంతమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్న డల్లాస్ చాప్టర్ సభ్యులను ప్రత్యేకంగా ప్రశంసించారు. అలాగే, నాట్స్ చైర్ విమెన్ అరుణ గంటి కూడా ఈ సందర్భంగా డల్లాస్ చాప్టర్ సభ్యులకు అభినందనలు తెలిపారు.

# ఇర్వింగ్ వద్ద గాంధీ జయంతి



టెక్సాస్ రాష్ట్ర మహాత్మాగాంధీ స్మారకస్థలివద్ద గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రవాస భారతీయులు బాపుకు పుష్పాంజలి ఘటించారు. మహాత్మాగాంధీ వె-ుమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. ప్రసాద్ తోటకూర, కాన్సుల్ జనరల్ ఆఫ్ ఇండియా (హ్యుస్టన్) డీసీ మంజునాథ్, డీసీకి చెందిన ప్రవాసాంధ్రుడు రవి పులి తదితరులు పాల్గొన్నారు. రవి పులిని కాన్సుల్ జనరల్ మంజునాథ్ సన్మానించారు. శాంతికి సంకేతంగా తెల్లటి పావురాలను ఆకాశంలోకి వదిలారు. బోర్డు సభ్యులు రావు కల్వల, మురళి వెన్నం, దినేష్ హూడా, కమల్ కౌశిక్, షబ్నం మొద్గిల్, శైలేష్ షా, ఉర్మిత్ సింగ్, సుష్మా మల్హోత్రా తదితరులు పాల్గొన్నారు.

# గిన్నీస్ రికార్డు సాధించిన తెలుగుతేజం నిహాల్




న్యూ జెర్సీ: అమెరికాలో తెలుగు విద్యార్థి శ్రీ నిహాల్ తమ్మనకు అరుదైన గౌరవం లభించింది. తాను స్థాపించిన రీ సైక్లింగ్ మై బ్యాటరీ అరుదైన గిన్నీస్ వరల్డ్ రికార్డ్ సాధించింది. ఏకథాటిగా ఒక్కరోజులోనే 31,204 బ్యాటరీలను లైనింగ్ చేసి రికార్డ్ సృష్టించారు. ప్రపంచంలో అత్యధికంగా ఒక్కరోజులోనే 30 వేలకు పైగా బ్యాటరీలను ఇంతవరకు ఎవరు లైనింగ్ చేయలేదు.. తన రీ సైకిల్ మై బ్యాటరీ సంస్థ సభ్యుల సహకారంతో ఈ ఘనతను నిహాల్ సొంతం చేసుకున్నారు.

ఇది ప్రపంచంలో పర్యావరణ మేలు కోరుకునే ప్రతి ఒక్కరికి స్ఫూర్తిని ఇస్తుందని గిన్నీస్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. న్యూజెర్సీ ఎడిసన్‌లో రీ సైకిల్ మై బ్యాటరీ సంస్థ సాధించిన విజయాలను అధికారికంగా నమోదు చేసి నిహాల్‌కు గిన్నీస్ రికార్డు ధ్రువ పత్రాన్ని అందించారు. రీసైకిల్ మై బ్యాటరీ సాధించిన ఈ విజయం తన పిలుపు స్పందించిన విద్యార్థుల సహకారంతోనే సాధ్యమైందని ఈ సందర్భంగా నిహాల్ తెలిపాడు. చిన్ననాటి నుంచే పర్యావరణ పరిరక్షణపై నిహాల్ దృష్టి. కాలం చెల్లిన బ్యాటరీలను ఎక్కడ పడితే అక్కడ పడేయడం వల్ల పర్యావరణానికి ఎంత నష్టం కలుగుతుంది అనే దాని గురించి చదివిన శ్రీ నిహాల్ పర్యావరణ మేలు కోసం నడుంబిగించాడు.





# స్విట్జర్లాండ్‌లో స్విస్ గణేశా మహొత్సవ్, ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

స్విట్జర్లాండ్‌లోని ఎన్నారైలు స్విస్ గణేశా మహొత్సవ్ –2023 పేరిట గణపతి నవరాత్రులు ఘనంగా జరుపుకున్నారు. ఎకో ఫ్రెండ్లీ పేపర్ గణనాథుని ప్రతిష్టించి పిల్లలు, పెద్దలు అందరు శాస్త్రోక్తంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

# బతుకమ్మ, దసరా వేడుకల సందడి

అమెరికా లోని వివిధ నగరాలతో పాటు సింగపూర్, దుబాయ్, లండన్, యూఏఈలలోని తెలుగు అసోసియేషన్‌లు ...  తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా ఉన్న బతుకమ్మ వేడుకలను, దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయి. తెలంగాణ అసోసియేషన్లతోపాటు, తెలుగు అసోసియేషన్‌లు, జాతీయ తెలుగు సంఘాలు కూడా ఈ వేడుకల్లో పాల్గొనడంతోపాటు వివిధ చోట్ల నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయి. ఆ వేడుకలకు సంబంధించిన వివరాలను ఫ్లయర్స్‌లో చూడవచ్చు.




































# దేవర ఇప్పుడు మరో సంచలనం



స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో 'యంగ్ టైగర్ ఎన్టీఆర్' హీరోగా రాబోతున్న పాన్ ఇండియా సినిమా 'దేవర'. ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. తాజాగా 'దేవర' సీక్వెల్ పై ఓ క్రేజీ అప్ డేట్ వినిపిస్తోంది. చనిపోయాడు అనుకున్న దేవర (ఫ్లాష్ బ్యాక్‌లో వచ్చే ఎన్టీఆర్ రెండో పాత్ర).. క్లైమాక్స్ సీక్వెన్స్ లో బిగ్ ట్విస్ట్ ఇస్తాడని.. అలాగే ఈ క్లైమాక్స్ లోనే దేవర కథకు సంబంధించిన మిస్టరీ పాయింట్ కూడా రివీల్ అవుతుందని.. ఈ పాయింట్ దగ్గరే దేవర సీక్వెల్‌కి లీడ్ ఉంటుందని వార్తలు వచ్చాయి. అందుకు తగ్గట్టుగానే 'దేవర' సినిమాకు సంబంధించి అభిమానులకు ఆసక్తికర అప్‌డేట్ ఇచ్చారు దర్శకుడు కొరటాల శివ. ఈ సినిమాని రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. తొలిభాగం 2024 ఏప్రిల్ 5న వస్తుందని గుర్తు చేశారు. ఈ మేరకు ఓ వీడియో విడుదల చేశారు. 'కొత్త ప్రపంచాన్ని పరిచయం చేసేదికావడంతో 'దేవర' కథ విషయంలో ఎన్టీఆర్‌సహా మేమంతా ఉద్వేగానికి గురయ్యాం. ఇందులో బలమైన పాత్రలెన్నో ఉన్నాయి. ఎంతో ఉత్సాహంగా చిత్రీకరణ ప్రారంభించిన తర్వాత ఆ ప్రపంచం రోజురోజుకు పెద్దదైపోయింది. కొన్ని షెడ్యూల్స్ షూటింగ్ ఔట్‌పుట్‌తో మాలో రెట్టింపు ఉత్సాహం కలిగింది. నిడివిని దృష్టిలో పెట్టుకుని ఒక్క సన్నివేశం, ఒక్క సంభాషణ కూడా తొలగించలేమని అంతా ఫీలయ్యాం. ఒక్క పార్ట్‌లో ఇంత పెద్దకథను ముగించేయడం తప్పు అన్న నిర్ణయానికి వచ్చాం. పాత్రలు, వాటి భావోద్వేగాలను పూర్తిస్థాయిలో చూపించాలంటే ఒక్క పార్ట్‌లో కుదరదనుకున్నా. అందరితో చర్చించి పార్ట్ 2 నిర్ణయం తీసుకున్నా" అని శివ వివరించారు.

ఈ సినిమాలో ఎన్టీఆర్ ఓల్డ్ పాత్ర అదిరిపోతోందట. అందుకు తగ్గట్టుగానే తన పాత్ర కోసం తారక్ కూడా డిఫరెంట్ మేకోవర్ ట్రై చేస్తున్నాడు. మొత్తానికి ఈ సినిమా కోసం కొరటాల కూడా బాగా కసరత్తులు చేశాడు. అందుకే దేవర కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పైగా ఇప్పటికే ఎన్టీఆర్ కొరటాల కాంబినేషన్ లో గతంలో వచ్చిన 'జనతా గ్యారేజ్' పెద్ద హిట్ కావడంతో ఈ సినిమాపై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. దీనికితోడు సీక్వెల్ కూడా ఉంటుందని ప్రకటించడంతో ఈ సినిమా పై తారక్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా చూస్తున్నారు. ఈ చిత్రంతో జాన్వీ కపూర్ దక్షిణాది చలన చిత్ర పరిశ్రమకు పరిచయం అవుతోంది. బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు.

# మెరిసిపోతున్న ఈషారెబ్బా





ఈషా రెబ్బా.. పేరులో ఉత్తరాది వాసనలు కనిపిస్తున్నా.. మాటలో మాత్రం తెలంగాణ ఘాటు తెలిసిపోతుంది. తను ఓరుగల్లు బిడ్డ. అయితేనేం, పరిధులు గీసుకోలేదు. అందుకే తమిళ, మలయాళ పరిశ్రమలో కూడా పేరు తెచ్చుకుంది. వెబ్‌సిరీస్‌కూ ఓకే చెబుతున్నది. తాజా చిత్రం.. మామా మశ్చీంద్ర! ఇందులో తన పేరు 'వైరల్ విశాలాక్షి' అందుకు తగ్గట్టుగానే ఆమె పేరు ఇప్పుడు తెగ వైరల్ అవుతున్నది. 'అరవింద సమేత', 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్' సినిమాల్లో నటించి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ ఈషా రెబ్బా సినిమాలే కాదు ఆమె నటించిన త్రీ రోజెస్, 'దయా' వెబ్ సిరీస్‌లు కూడా ఆమెకు మంచి పేరును తీసుకొచ్చాయి. ప్రస్తుతం హీరో సుధీర్ బాబు సరసన ఆమె హీరోయిన్‌గా నటించిన 'మామ మశ్చీంద్ర' సినిమా విడుదలకు సిద్ధమయ్యింది. 'మామ మశ్చీంద్ర' లో తాను సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా కనిపిస్తానని చెప్పింది ఈషా రెబ్బా."ఇందులో తన పాత్ర పేరు వైరల్ విశాలాక్షి. సోషల్ మీడియాలో షార్ట్ వీడియోలు చేస్తుంటాను. చాలా హైపర్‌గా ఉంటాను. వైరల్ వీడియోలు చేయడం అంత తేలిక కాదు. ఈ పాత్ర చేస్తున్నపుడు సోషల్ మీడియాలో వీడియోలు చేసేవారి కష్టం తెలిసింది" అని చెప్పుకొచ్చింది ఈషా. 'మామ మాశ్చీంద్ర'లో సుధీర్ బాబు ట్రిపుల్ రోల్ చేస్తున్న సంగతి తెలిసిందే. నటుడు రచయిత హర్షవర్ధన్ ఈ సినిమాతో దర్శకుడిగా మారుతున్నారు.

లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ సినిమాతో తొలిసారి సిల్వర్ స్క్రీన్‌పై మెరిసింది ఈషా రెబ్బా ఈ వరంగల్ చిన్నది ఓ వైపు లీడ్ రోల్స్, మరోవైపు క్యారెక్టర్ రోల్స్ చేస్తూ ఇప్పుడు ఫుల్ బిజీగా ఉంది. ఒట్టు సినిమాతో గతేడాది మాలీవుడ్‌లోకి కూడా ఎంట్రీ ఇచ్చింది ఈషారెబ్బా. ఈ బ్యూటీ తాజాగా తమిళంలో నటిస్తున్న కొత్త సినిమా అప్‌డేట్ అందించింది. ఈషా రెబ్బా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం చెన్నైలోని కాళికాంబల్ టెంపుల్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛ్ అయింది. ఇలా వరుస చిత్రాలతో అటు తెలుగులోనూ, ఇటు తమిళంలోనూ ఈషా రెబ్బా మెరిసిపోతోంది.

# ఐరిస్ రాఘవ... ఎన్నో ప్రత్యేకతలు...





హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగంలో అత్యున్నత ప్రాజెక్టులు కట్టడాలను నిర్మిస్తున్న రాఘవ సంస్థకి దేశంలోనే రియల్ ఎస్టేట్‌రంగంలో ఓ గుర్తింపు ఉంది. శ్రేష్ఠత, నాణ్యతతోపాటు కస్టమర్‌కు అవసరమయ్యేలా ప్రాజెక్టులను నిర్మించి ఇవ్వడంతోపాటు, వారి సంతృప్తినే వ్యాపార అవకాశంగా మలుచుకుని ప్రాజెక్టులను చేపడుతోంది. రియల్ ఎస్టేట్, మౌలిక సదుపాయాలు మరియు పట్టణ అభివృద్ధి వంటి ఇతర నిర్వహణ రంగాలలో తన వ్యాపారాన్ని రాఘవ సంస్థ విస్తరించి ఉంది. లగ్జరీగా కనిపించేలా నిర్మాణాలను చేపట్టడంతోపాటు అవసరమైన సౌకర్యాలు, ఆకట్టుకునేలా మౌళిక సదుపాయాలను అందించడంతోపాటు ల్యాండ్‌మార్క్ గా నిలిచి పోయేలా నిర్మాణాలను రాఘవ సంస్థ అందిస్తోంది.



**Mr. P Harsha Reddy**
Managing Director

ఐరిస్ – హైదరాబాదుకు చెందిన ఒక అద్భుతమైన ఆర్కిటెక్చరల్ అద్భుతంగా కూడా చెప్పవచ్చు. ఐరిస్ అద్భుతమైన నిర్మాణ వివరాలను కలిగి ఉన్న అద్భుతంగా రూపొందించబడిన ప్రాజెక్టుగా ప్రపంచానికి ప్రసిద్ధి చెందింది. ఎగువ నుండి స్కై ఐలాండ్‌తో మొదలై దిగువకు గ్రాండ్ ఎంట్రన్స్‌తో అత్యున్నతమైన లగ్జరీ లైఫ్‌ను మీరు ఇక్కడ అనుభవించవచ్చు. ఆకట్టుకునే డిజైన్‌తో నిర్మించిన అత్యంత డిమాండ్ ఉన్న ప్రాజెక్టులలో ఐరిస్ హైదరాబాద్‌కు కొత్త చిరునామాగా కనిపించనున్నది.

**ప్రత్యేకతలు :**

ఐరిస్ నిర్మాణంలో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. 4, 6 బెడ్ రూమ్‌లతో నిర్మితమయ్యే ఈ ప్రాజెక్టు అల్ట్రా లగ్జరీ అపార్టుమెంట్‌గా చెప్పవచ్చు. 1 లక్ష స్క్వేర్‌ఫీట్‌తో 45 అంతస్థులతో స్కై ఐలాండ్‌తో ఉన్న ఈ ప్రాజెక్టు అందరినీ ఇట్లే ఆకట్టుకుంటుంది. ఒక చల్లని కొలను, వాకింగ్ ట్రాక్, పచ్చదనంతో కూడిన పచ్చదనం మరియు 45 అంతస్తుల పైభాగంలో ఉండాలని మీరు ఊహించని మరికొన్ని అద్భుతమైన సౌకర్యాలు ఇందులో ఉన్నాయి. మంచి జీవన అనుభవాన్ని అందించే ఇంటితో పాటు, మీకు తగినంత విశ్రాంతిని అందించే వాతావరణాన్ని ఇక్కడ మీరు చూడవచ్చు. రిఫ్రెష్, బ్రేక్‌అవుట్ ప్రాంతాలు. ఆటలు ఆడేందుకు అనువైన స్థలాలు, పార్టీలకోసం ప్రత్యేక ప్రదేశాలు ఇలా ఎన్నో సౌకర్యాలు మరియు క్లాసీ జీవన అనుభవంతో మీ జీవితాన్ని స్టైలిష్‌గా ఎలివేట్ చేసుకోండి. ప్రత్యేకమైన నాన్-వెహిక్యులర్ జోన్‌తో, స్టిల్ట్ ప్రాంతం రీడింగ్ డెక్, సీనియర్ సిటిజన్స్ కార్నర్, జాగింగ్ / సైక్లింగ్ లూప్, లాబీతో మీకు ఉత్తేజకరమైన కొత్త జీవితాన్ని అందిస్తుంది. గార్డెన్, ఫ్రిస్బీ లాన్, క్రికెట్ నెట్‌లు, పిల్లల ఆట స్థలం, అవుట్‌డోర్ ఫిట్‌నెస్, టెన్నిస్ కోర్ట్, మల్టీపర్పస్ లాన్, స్క్వాష్ కోర్ట్, హాఫ్ బాస్కెట్‌బాల్ కోర్ట్, 2 బ్యాడ్మింటన్ కోర్ట్‌లు మరియు యాంఫీథియేటర్ వంటి సౌకర్యాలు మిమ్మల్ని ఈ ప్రాజెక్టులో ఉంచేలా చేస్తుంది. ఇలా ఎన్నో ప్రత్యేకతలతో ఉండే ఈ ప్రాజెక్టు అన్నీ ప్రాంతాలకు దగ్గరలోనే ఉంది. హైదరాబాద్‌లోని రాయదుర్గం మల్కం చెరువు వద్ద ఈ ప్రాజెక్టు ఉంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఇతర వివరాలకోసం సంప్రదించండి.

7 Acres
Ample space for parking, dedicated green area, wide common area and exclusive areas for sports and leisure.

3 Towers
A highly distinct design that boasts best-inclass architecture, engineering and construction.

45 Floors in Each Tower
Cityscapes, skyline glimpses, flooding sunlight, and flowing wind to bring in some pleasantness.

6 BHK Luxury Apartments
Ample, roomy and spacious apartments with personal elevators and separate servant rooms.

Sophisticated Clubhouse
A place to celebrate, shop, work, workout, play and enjoy is right in the clubhouse

Office : Raghava, 4th Floor , G-Square Building, Beside Raidurgam Police Station, Serilingampally, Hyderabad.
Site: IRIS by RAGHAVA, Near Malkam Cheruvu, Raidurgam, Hyderabad, T.S., +91 9289 212 12
www.irisbyraghava.world, sales@raghava.world

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... సింగపూర్ బతుకమ్మ ఉయ్యాలో...

TELANGANA CULTURAL SOCIETY (SINGAPORE)
UEN: T12SS0062K

అధికారిక ప్రచార భాగస్వాములు
NEWS 360 | నమస్తే NRI .నెట్
పై ఛానల్లలో లైవ్‌లో ప్రసారం కాబోతుంది
LIVE

# తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్)
ఆధ్వర్యంలో
16వ సారి ఘనంగా జరుపుకోబోతున్న మన తెలంగాణ పూల పండుగ

# సింగపూర్ బతుకమ్మ పండుగ 2023

ప్రవేశం ఉచితం

బంధుమిత్ర సకుటుంబ సపరివార సమేతంగా విచ్చేయడానికి
ఇదే మా ఆహ్వానం

FOOD WILL BE SERVED

తేది : 21 అక్టోబర్ 2023, శనివారం, సా॥ 5 గం॥ల నుండి రా॥ 9 గం॥ల వరకు
స్థలం : సంబవాంగ్ పార్క్ మైదానం (Near Car Park C1), సింగపూర్.

SEMBAWANG PARK

FREE BUS

**Jute Bag** for each TCSS Bathukamma registered family which contains Sweet & Snack.

Singa's Dandiya's Lucky Draw Winners (#10) will get **Beautiful Sarees**

చక్కటి మరియు పెద్ద బతుకమ్మలు. Special Attire & etc., will get **Attractive Gifts** (#10) by Soujanya Home Decors

**Individual Gold Sponsors:**
- Kavitha Anand
- Subhash Reddy Dunthula
- Satya Narayana Shivanathuni (Satish) & Vijender Muddam
- Venkatesh Gupta

**Individual Silver Sponsors:**
- Kiran Kumar Erraboina • Alex Tallapalli • Rakesh Reddy Rajidi
- Ajay Nandagiri • Sai Krishna Komakula • Suresh Mateti & Arun Kanaganti
- Naveen Kumar Mudrakola • Lalamgar Venu Gopal & Madhavi
- Nagesh Tekuri • Karen (Prudential) • Sandeesh Kodupuganti
- Kailasapu Kiran & Swapna • Ramu Madichetti & Jithendra Kandre

**SPECIAL THANKS TO OUR PROUD SPONSORS**

TRUE WEALTH INDIA LLP – SVS SRIVASUDA
ASBL
LIVSPACE
MAKUTA – CROWN OF EXCELLENCE
Koh Yan Xiang +65 9819 6078
Jayne Lee +65 9728 5127
AIA – HEALTHIER, LONGER, BETTER LIVES
GARRANTO ACADEMY
inypay
PropNex KUMAR – MR.KUMAR +65 82828214
vajra – building values
MY HOME SAYUK – 2, 2.5 & 3 BHK PREMIUM LIFESTYLE APARTMENTS – TELLAPUR – Flat Sizes: 1355 - 2262 SFT
SMR VINAY ICONIA
APJ ABIRAAME – +65 9851 2245 – Exclusive Gold & Diamond Jewellery Collections
APJ JEWELLER PTE LTD. – EXCLUSIVE SILVER SHOWROOM – +65 8028 9157
CVM HOSPITAL – KARIMNAGAR. Tel: 0878-2243999, 2953999 – CVM COLLEGE OF PHARMACY
AI PALS PTE. LTD. – A Trusted Partner In Transforming Your Business
SMR HOLDINGS
SARIGAMA INDIAN CUISINE
SP SYSNET – Solution that's perfect
EnSoft – The Essence of IT
TINKER TOTS MONTESSORI – +65 8201 1461
VELAN SUPER MART
TRIPURA CONSTRUCTIONS
VASUDHA

www.facebook.com/tcssingapore | contact@tcs-singapore.org | www.tcs-singapore.org


www.sumadhuragroup.com
SUMADHURA
DELIVERING HAPPINESS
WHERE YOUR HEART FINDS A HOME
INVEST WITH CONFIDENCE IN YOUR MOTHERLAND
THE OLYMPUS
LIVE EXCEPTIONALLY
3BHK Ultra-luxury Residences
Ongoing Project
Financial District
Starting From ₹2.26 Cr*
SUMADHURA HORIZON
3BHK Ultra-luxury Residences
Ready To Move-in
Kondapur
Starting From ₹1.93 Cr*
SUMADHURA'S GARDENS by the BROOK
2BHK, 2BHK+Study & 3BHK Luxury Residences
Phase 1 (Ongoing) & Phase 2 (Launching Soon)
Shamshabad
Starting From ₹87.31 Lakhs*
CONNECT WITH US:
+91 8431 666 999
TS RERA NO. P02400003072 RERA NO. P02400001051 TS RERA NO. P02400007022 TS RERA NO. PO2400004411